# షూటింగ్ పోటీలకు ఎంపిక

**రాయచోటి అర్బన్** : రాయచోటి ప్రభుత్వ డిగ్రీకళాశాలకు చెందిన ఎన్‌సిసి కేడెట్ ఎస్.శిరీన్ షూటింగ్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ హేమలత తెలిపారు. కళాశాలలో గురువారం శిరీన్‌ను వైస్‌ప్రిన్సిపల్, అధ్యా పకులతో కలసి ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిగ్రీ రెండవ సంవత్సరం బికాం కంప్యూటర్ కోర్సు చదువుతున్న శిరీన్ మావలంకర్ షూటింగ్ కాంపిటీషన్ 2022కు తిరుపతి గ్రూప్ తరపున ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ యునియా నాయక్, కళాశాల ఎన్‌సిసి అసోసియేట్ ఆఫీసర్ లెఫ్టినెంట్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

**30న గెస్ట్‌లెక్చరర్ పోస్టుకు ఇంటర్వ్యూ**

ఈ నెల 30న కళాశాలలో కంప్యూటర్ శాస్త్రంలో గెస్ట్ లెక్చరర్ పోస్టుకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ హేమలత తెలిపారు. అర్హులు ఉదయం 10 గంటలకు హాజరు కావాలన్నారు.




**శిరీన్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు**



సాక్షి
వైఎస్ఆర్ జిల్లా



# కబడ్డీ చాంపియన్‌కు అభినందనలు



విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల అధ్యాపక బృందం

**రాయచోటిటౌన్ :** రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి ఎస్.అలీ అహమ్మద్ జాతీయ స్థాయి కబడ్డీ క్రీడలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించినందుకు కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలిపారు. గత నెలలో గోవాలో నిర్వహించిన జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో రాయచోటి ప్రభుత్వ కళాశాలకు చెందిన బీకాం మొదటి సంవత్సరం విద్యార్థి ఎస్.అలీ అహమ్మద్ పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. బంగారు పతకంతో బుధవారం కళాశాలకు రాగా ప్రిన్సిపల్ డాక్టర్ హర్షలతా పంకజ్, ఫిజికల్ డైరెక్టర్ జబీవుల్లా, ఇతర అధ్యాపకులు అభినందిస్తూ జాతీయ స్థాయిలో రాయచోటి పేరు ప్రఖ్యాతులు ఇనుమడింపజేశారని ప్రశంసల జల్లు కురిపించారు.

20 - dec - 2022




# జాతీయ వాలీబాల్ పోటీలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి

Venkata Ramana

33 mins ago

61 వీక్షించారు

యోగి వేమన యూనివర్సిటీ లో సోమవారం ఇంటర్ కాలేజియేట్ వాలీబాల్ టోర్నమెంటులో రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బి. కామ్. మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి షేక్ మహమ్మద్ గౌస్ పాల్గొని ఎస్. ఆర్. ఎమ్ యూనివర్సిటీ, చెన్నయ్ లో జరుగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. హర్షలతా పంకజ్ తెలిపారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ షేక్ జబీవుల్లా ఇతర అధ్యాపకులు మహమ్మద్ గౌస్ ని అభినందించారు.

రాయచోటి